సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

- ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగదు
- బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్

సమస్యలు ఉంటే ఫోన్ చేయాలని విద్యార్థినులకు సెల్ నంబర్ ఇస్తున్న ప్రశాంత్

కాశీబుగ్గ, డిసెంబర్ 4: గురుకుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను బుధవారం ఆయన విద్యార్థి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 900 పైగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని, సుమారు 50 మంది విద్యార్థులు ఈ ఏడాదిలో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏ ముఖం పెట్టుకొని విజయోత్సవాలు చేసుకుంటున్నదని విమర్శించారు.

బీఆర్ఎస్వీ గురుకుల బాట నిర్వహిస్తుంటే రేవంత్ సర్కార్‌కు భయం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు చనిపోతున్నా ఈ ప్రభుత్వానికి చలనం లేదని విమర్శించారు. గురుకుల విద్యార్థులు, అధికారులు, ప్రిన్సిపాళ్లను ప్రభుత్వ పెద్దలు బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా గురుకులాల సమస్యలపై బీఆర్ఎస్వీ పోరాడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పసునూరి టోని, అర్షం మధు, రాజేశ్, మహేశ్, ఆదిత్య పాల్గొన్నారు.

'ఆశ'లకు రూ. 18 వేల వేతనం చెల్లించాలి

- బకాయిలు విడుదల చేయాలి
- ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవి
- వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఖిలావరంగల్, డిసెంబర్ 4: ఆశ కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల వేతనం చెల్లించి, బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బుధవారం ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రధాన గేటు ఎదుట బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 ఏళ్ల నుంచి మాతాశిశు మరణాల రేటు తగ్గించడంతోపాటు ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆశ కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఆశ వర్కర్లకు రూ. 18 వేల వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సత్య శారదకు అందజేశారు. కార్యక్రమంలో చినగారి రాణి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చైతన్య, నాయకులు కల్యాణి, సుజాత, రజిని, కవిత, మల్లీశ్వరి, రమ, మాధవి, మంజుల పాల్గొన్నారు.

నల్లబెల్లి: నందిగామలో మల్లయ్యకు నివాళులర్పిస్తున్న పెద్ది

బాధిత కుటుంబాలకు పెద్ది పరామర్శ

ఖానాపురం/నల్లబెల్లి, డిసెంబర్ 4: ఖానాపురం మండలం కొత్తూరుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాషబోయిన చంద్రయ్య(56) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని చంద్రయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, బూస అశోక్, బాలునాయక్ ఉన్నారు. అలాగే, నల్లబెల్లి మండలం నందిగామకు చెందిన మండల సమాఖ్య సీఏ దూడూరి రవి తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వర్‌రావు, చెట్టుపల్లి దామోదర్‌రావు, గుగులోత్ సారయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాములు ఉన్నారు.

టఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా రజినీకాంత్

ఖానాపురం, డిసెంబర్ 4: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా బుధరావుపేటకు చెందిన నందగిరి రజినీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో 2009 నుంచి 14 వరకు జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో 736 రోజుల రిలే నిరాహార దీక్షలు నిర్వహించినందుకు తనకు ఈ అవకాశం ఇచ్చారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సర్కారు బడిలో ఏసీబీ వారోత్సవాలు

ఖిలావరంగల్, డిసెంబర్ 4: కృష్ణాకాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏసీపీ వారోత్సవాలు నిర్వహించారు. 'అవినీతి ఏవిధంగా ఆర్థిక వ్యవస్థను బలహీనం చేస్తుంది' అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ సమ్మయ్య, డీఈవో గంప అశోక్‌కుమార్, హెచ్ఎం జీ లక్ష్మయ్య, రవికుమార్, సందీప్, సమ్మయ్య, మస్నా, రాహుల్ పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు అన్నదానం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 4: యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అన్నదానం చేశారు. గునిగంటి రఘు గౌడ్-సంధ్యారాణి కుమారుడు సాయి సాత్విక్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా భోజన సదుపాయం కల్పించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, కానిస్టేబుళ్లు కన్నె రాజు, బొట్టు కమలాకర్, కోలా రాజేశ్, టీచర్ సుమన్, పృథ్వీ, రాజ్‌కుమార్, రాంప్రసాద్, సృజన, జ్యోతి, భావన, యాకయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474, 8374999475
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దీక్ష చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

సమస్యల పరిష్కారం కోసం దీక్షలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 4: రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలకు నాణ్యమైన విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, భూమి, రెండు వందల గజాల్లో నాలుగు గదుల ఇళ్ల సాధన కోసం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ సెంటర్‌లో బుధవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, ప్రతి గ్రామంలో అత్యాధునిక పాఠశాల, కళాశాలను స్థాపించాలని, ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, అర్హతను బట్టి చేతినిండా పని కల్పించాలని, అర్హులకు సాగునీటి సౌకర్యంతోపాటు ఎకరం భూమి ఇవ్వాలని, 200 గజాల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటి రోజు దీక్షలో కేడల ప్రసాద్, సిలివేరు రవి, గాదె పూర్ణచందర్, రొడ్డ మురళీకృష్ణ, సంగాల శివకృష్ణ, సునీల్, శ్రీనివాస్, వెంకటస్వామి, నగేశ్, మల్లికార్జున్, బాబు, రాకేశ్, స్వామి, రవళి పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ఖిలావరంగల్, డిసెంబర్ 4: దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నం తెపారు. రాంకీ ఎన్‌క్లేవ్‌కు చెందిన భూర యాదిశ్‌కుమార్, ధర్మారానికి చెందిన గట్టు శ్రీధర్‌గౌడ్‌కు మధ్య ఆస్తి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. యాదిశ్‌కుమార్ బుధవారం బైక్‌పై వెళ్తుండగా వెంకట్రామ జంక్షన్ సమీపంలో శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు మరో గుర్తుతెలియని వ్యక్తి కారుతో బైక్‌ను అడ్డగించారు. అనంతరం యాదిశ్‌కుమార్‌ను కారులో తీసుకెళ్లారు. తర్వాత అతడిని కారులో నుంచి బయటకు తోసేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే, ఆస్తి పంపకాల్లో తల్లీకూతుళ్లపై దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తూర్పుకోటకు చెందిన తల్లీకూతుళ్లు కోడరి రజిత, లక్ష్మిని తమ సమీప బంధువులైన కాశబోయిన అనిల్, యాదనాల ఆమని, నయాదనాల రజిత, బట్టుమేకల రజిత, బట్టుమేకల రాజు, బట్టుమేకల ఐలయ్య ఆస్తి పంపకాల విషయంలో ఈ నెల 1న ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా కొట్టారు. స్థానికులు అడ్డుకొని వారిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 4: ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన జోజీపేటనారాయణ తండాలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నాగోత్ శౌరీ పొలం వద్దకు వెళ్తున్నాడు. అతడి ముందు వెళ్తున్న హార్వెస్టర్‌ను ఒక్కసారిగా రివర్స్ తీయడంతో శౌరీ వాహనం కింద పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడిన శౌరీని వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హనుమకొండకు తరలించారు.

ముదిరాజ్ సంఘం కాశీబుగ్గ ఏరియా నూతన కార్యవర్గం

ముదిరాజ్ సంఘం కాశీబుగ్గ నూతన కార్యవర్గం ఎన్నిక

కాశీబుగ్గ, డిసెంబర్ 4: ముదిరాజ్ సంఘం కాశీబుగ్గ ఏరియా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముదిరాజ్ సంఘం కాశీబుగ్గ అధ్యక్షుడు బిల్లా శివశంకర్ తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేశబోయిన దేవేందర్, ఉపాధ్యక్షుడిగా గౌరబోయిన తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కూరాకుల చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా ఇప్ప శ్రీనివాస్, కోశాధికారిగా సంగినేని వేణుగోపాల్, సహాయ కోశాధికారిగా కేశబోయిన పవన్, ఆర్గనైజర్లుగా కేశబోయిన రాజు, వన్నాల రాజు, కార్యదర్శులుగా కొడారి నవీన్, చిన్నరాజు, గికూరు సురయ్య, డేగల శ్రీనివాస్, జట్టబోయిన రాజు, గౌరవ సలహాదారులుగా బయ్యాస్వామి, కూరకుల పెద్ద రాజు, మేడి రాజు, కొడారి సుధాకర్, కూరాకుల చిన్న రాజు, మౌటం శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

నెక్కొండ, డిసెంబర్ 4: నెక్కొండ జడ్పీహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ్ తన బాల్యమిత్రుడు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జుత్తి కిరణ్‌ప్రసాద్‌తో కలిసి బుధవారం పాఠశాలలోని 145 మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఎంఈవో రత్నమాల, హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఐలయ్య, ఇక్బాల్, శ్రీదేవి, వినయ్‌కుమార్, ఇమ్మానియేల్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, కుబ్రా, సబియా సుల్తానా, విజయలక్ష్మి, సుధాకర్, ఉమ, హెచ్ఎం జాన్‌నాయక్, ఉపాధ్యాయులు ప్రశాంత్, రంజిత్‌కుమార్, భారతి, మాలతి, రాజేందర్, భిక్షపతి, భద్రూ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంఈవో, హెచ్ఎం

కంపించిన భూమి

భయాందోళనలో జిల్లా ప్రజలు

ఖిలావరంగల్/కరీమాబాద్/గీసుగొండ/నర్సంపేట/నెక్కొండ/సంగెం/ఖానాపురం, డిసెంబర్ 4: జిల్లాలో బుధవారం కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వరంగల్ నగరంలోని పలుచోట్ల ఉదయం 7.25 గంటలకు భూమి మూడు సార్లు కుదిపేసింది. సుమారు పది సెకండ్లలోపు భూమి కంపించడంతో ఇళ్లలోని సామగ్రి కిందపడినట్లు స్థానికులు తెలిపారు. భయందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. ఖిలావరంగల్, శివనగర్, విలీన గ్రామాల్లోని ప్రజలు రోడ్లపైకి వచ్చారు. వరంగల్‌లో 60 ఏళ్ల క్రితం భూకంపం వచ్చిందని వృద్ధులు తెలిపారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోనూ భూమి కంపించింది. అలాగే, గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్లలో భూకంపం వచ్చింది. ఇంట్లో వస్తువులు కదలడం, శిథిలావస్థలో ఉన్న గోడలు కూలిపోవడంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. నర్సంపేట పట్టణంలో ఉదయం 7.28 గంటలకు 5 సెకన్ల వరకు భూ ప్రకంపనలు వచ్చినట్లు ప్రజలు తెలిపారు. నెక్కొండ మండలంలో ఉదయం 7.27 గంటల ప్రాంతంలో భూమి కంపించడంతో ప్రజలు బెంబేలెత్తారు. సంగెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 7.20 గంటలకు స్వల్పంగా భూమి కంపించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. సంగెం చెరువు కట్టపై చిన్నగొయ్యి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు దాన్ని పూడ్చారు. ఖానాపురం మండలవ్యాప్తంగా ఉదయం కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది.

సంగెం చెరువు కట్టపై ఏర్పడిన గొయ్యి

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట, డిసెంబర్ 4: మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన కమిటీని వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ ప్రకటించారు. అధ్యక్షుడిగా జన్ను రాములు, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి పవిత్రన్, ఉపాధ్యక్షుడిగా రామ్ సారయ్య, కార్యదర్శులుగా మాతంగి లక్ష్మణ్, గాదె సుధాకర్, ప్రచార కార్యదర్శులుగా జన్ను నర్సయ్య, గ్యార శ్రీనివాస్, సభ్యులుగా మారపెల్లి ఎల్లయ్య, ములుగు మైసయ్య, ఎడ్ల కుమార్, గౌరవ సలహాదారులుగా ఇమ్మడి విజయ్‌పాల్, జిలుకర శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జన్ను నర్సయ్య, జక్కి శ్రీకాంత్, మరుపట్ల అంజయ్య, చెన్నయ్యయాదవ్, కంజర్ల మహేశ్, చీటూరి ఏలియా, భాస్కర్, బొక్కల ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

రామును సత్కరిస్తున్న ప్రజాసంఘాల నేతలు

రైతులకు రాజశ్రీ కోళ్లు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

పెరటి కోళ్లతో అదనపు ఆదాయం

పర్వతగిరి, డిసెంబర్ 4: పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామూనూరు కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఆరు వారాల వయస్సు ఉన్న రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళిక కింద మండలంలోని కమ్మాలకుంటతండా పరిధిలో 70 మంది రైతులు, నెక్కొండ మండలంలోని గేట్‌పల్లి తండాలోని 20 మందికి అందజేసి కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్ మాట్లాడారు. రైతులు పెరటి కోళ్లను పెంచడం వల్ల అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రాజు, డాక్టర్ గణేశ్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మాట్లాడుతున్న శ్రీనివాస్

పోచమ్మమైదాన్, డిసెంబర్ 4: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నేటికీ ఆచరణకు నోచుకోవడం లేదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ విమర్శించారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లోని కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహాలక్ష్మి, ఉద్యోగ, ఉపాధి హామీలు ఎండమావులుగా మారాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర కార్మిక వర్గానికి సంబంధించి కోటి 20 లక్షల మంది కార్మికులు, ఉద్యోగులు పని చేస్తున్నా షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవో ఇప్పటికీ విడుదల చేయలేని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మూడు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని, అండర్ గ్రౌండ్ బావులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారం చేపట్టగానే గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, నాయకులు సాంబయ్య, కుమార్, నరసింగం, రవి, ప్రదీప్, రమేశ్ పాల్గొన్నారు.

ఒకరు అనుమానాస్పద మృతి

బాబు(ఫైల్)

నల్లబెల్లి, డిసెంబర్ 4: అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని నారక్కపేటకు చెందిన గజ్జి బాబు(52) మంగళవారం వాగు ఒడ్డున ఉన్న తన వరి పొలాన్ని హార్వెస్టర్‌తో నూర్పిళ్లు చేయించేందుకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదు. మరోసారి బుధవారం తెల్లవారుజామున తమ పంట పొలాల పరిసర ప్రాంతాల్లో వెతికారు. ఈ క్రమంలో వాగు ఒడ్డున మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా తీవ్ర గాయాలు ఉండడంతో బాబుది హత్యా? ఆత్మహత్యా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గజ్జి బాబు నారక్కపేటలోని రేణుకుంట ఆగయ్య ఇంటికి ఇల్లరికం వచ్చి మణెమ్మను పెండ్లి చేసుకున్నాడు. అతడికి ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే, గతంలో జనశక్తి పార్టీ నేతృత్వంలో పోడు భూముల పోరాటంలో క్రియాశీలకంగా పని చేసి 12 ఏళ్లపాటు అజ్ఞాత జీవితం గడిపాడు. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వర్ధన్నపేటలో వీవోలకు సూచనలు చేస్తున్న డీపీఎం

'రికార్డుల నిర్వహణలో పొరపాట్లు ఉండొద్దు'

వర్ధన్నపేట, డిసెంబర్ 4: మహిళా సంఘాల రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని డీఆర్‌డీఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ సూచించారు. మండలకేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహిస్తున్న వీవోల అంతర్గత ఆడిట్ శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన హాజరై వీవోలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం వేణు, సీబీవో ఆడిటర్ వెంకట్, సీసీలు గోలి కొమురయ్య, టీ రమేశ్, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో మొసలి

బావి ఒడ్డున ఉన్న మొసలి

ఖానాపురం, డిసెంబర్ 4: మండలంలోని కొత్తూరు శివారు తుంగబంధం కాల్వ లంబాడి లచ్చమ్మ బుర్ర సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో మొసలి కనిపించింది. వానకాలం సాగు పూర్తి కావడంతో ఇటీవల పాకాల పంట కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు. దీంతో పంట కాల్వల్లో నీరు లేక మొసళ్లు ఒడ్డుకు చేరి సమీపంలోని వ్యవసాయ బావుల్లోకి వెళ్తున్నాయి. అటవీ అధికారులు స్పందించి బావులోకి చేరిన మొసళ్లను పట్టుకుని పాకాల సరస్సులో వదిలిపెట్టాలని రైతులు కోరుతున్నారు.

మెపా ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

దుగ్గొండి, డిసెంబర్ 4: నాచినపల్లికి చెందిన ఓరుగంటి కవిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, డీ చిరంజివి, తిరుపతి, కుమారస్వామి, రవీందర్, పొన్నం రాజు, జే రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మెపా నాయకులు

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

నేడు జిల్లాకు పీడీఎన్ఏ బృందం రాక

ఖిలావరంగల్, డిసెంబర్ 4: జిల్లాకు గురువారం విపత్తు అనంతర అవసరాల అంచాన బృందం (పీడీఎన్ఏ) రానున్నట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. కేంద్ర బృందంలోని 30 మంది సభ్యులను ఆరు టీంలుగా విభిజించామన్నారు. ఒక్కో టీంకు తహసీల్దార్, ఎంపీడీవోను లైసెన్ ఆఫీర్‌గా నియమించినట్లు చెప్పారు. వారికి జిల్లా అధికారులు, తహసీల్దార్లు సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి పాల్గొన్నారు. అలాగే, ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు ఎంజీఎం దవాఖానలో పలు అభివృద్ధి పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభిస్తారని కలెక్టర్ తెలపారు. ఓపీ కౌంటర్లు 4 నుంచి 6, ఫార్మసీ కౌంటర్లు 6 నుంచి 10, దివ్యాంగులు, మహిళలకు ఓపీ కేంద్రాలను ఆధునీకరించామన్నారు. వీటితోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు. అలాగే, కలెక్టర్ నేషనల్ హైవే నిర్మాణ పనులపై పర్వతగిరి మండలం ఏనుగల్లు, గీసుగొండ రైతులతో సమీక్షించారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న అకడమిక్ అధికారి సృజన్‌తేజ

నాణ్యమైన భోజనం అందించాలి

ఖానాపురం, డిసెంబర్ 4: విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల